# తెలుగు శాఖ
# సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాల

సుంకేసుల రోడ్డు, కర్నూలు - 518004.

(www.sjcknl.edu.in)

(Affiliated to Rayalaseema University, Kurnool, A.P.)

---

## కొండారెడ్డి బురుజు సందర్శన కార్యక్రమము

**కొండారెడ్డి బురుజు :** రాయలసీమ ముఖద్వారము కర్నూలు. కర్నూలు అంటేనే ప్రతీక కొండారెడ్డి బురుజు. ఆంగ్లేయుల దుర్మార్గపు పరిపాలనను ఎదిరించిన వీరుడు, పాలెగాడు, అంతకుమించి గొప్పదేశభక్తుడు నందికొట్టుకూరు తాలూకా పాతకోట గ్రామానికి చెందిన కొండారెడ్డి. అటువంటి వీరుని ప్రాణత్యాగానికి ప్రతీక కొండారెడ్డి బూరుజు. క్రీస్తుశకము 12 వ శతాబ్దములో అచ్యుత దేవరాయలు నిర్మించిన చారిత్రక కట్టడము కొండారెడ్డి బురుజు.

**ఉద్దేశం:** సెయింట్ జోసెఫ్స్ కళాశాల విద్యార్థినులకు కర్నూలు నగర నడిబొడ్డునగల ఎనిమిది శతాబ్దాల చరిత్రగల చారిత్రక కట్టడమైన కొండారెడ్డి బురుజు నిర్మాణ చరిత్ర, దాని విశిష్టత తెలియజేసే ఉద్దశ్యంతో కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో 2023 జులై 4 మంగళవారము కళాశాలలోని డిగ్రీ మొదటి సంవత్సరము బి.జడ్.సి మరియు బి.ఏం.సి విద్యార్థినులు 50 మందిని కొండారెడ్డి బురుజు సందర్శనార్థము తీసుకువెళ్ళాము. విద్యార్థినులకు కొండారెడ్డి బురుజు యొక్క నిర్మాణచరిత్ర మరియు రాజుల పరిపాలనా విశేషాలను వివరించాము. విద్యార్థినులు బురుజు నిర్మాణ విశేషాలను, నిర్మాణ నైపుణ్యాలను ఆసక్తిగా తిలకిస్తూ ఆనందాన్ని వ్యక్తము చేశారు.

## కార్యక్రమ ప్రయోజనాలు :

1. విద్యార్థినులు చారిత్రక విషయాలపై అవగాహనను పొందారు.

2. చారిత్రక నిర్మాణాల గొప్పదనాన్ని తెలుసుకున్నారు.

3. పూర్వపు రాజుల పరిపాలనా విశేషాలను తెలుసుకున్నారు.

4. విద్యార్థినులు మానసిక ఉల్లాసాన్ని ఆనందాన్ని పొందారు.

## కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలు




GPS Map Camera
Kurnool,AP,India
Old Bus Stand Road, Kothapeta, Kurnool, 518004, AP, India
Lat 15.833771, Long 78.048582
07/04/2023 10:56 AM GMT+05:30
Note : Captured by GPS Map Camera


GPS Map Camera
Kurnool,AP,India
Old Bus Stand Road, Kothapeta, Kurnool, 518004, AP, India
Lat 15.833777, Long 78.048579
07/04/2023 10:58 AM GMT+05:30
Note : Captured by GPS Map Camera


GPS Map Camera
Kurnool,AP,India
Old Bus Stand Road, Kothapeta, Kurnool, 518004, AP, India
Lat 15.833773, Long 78.048594
07/04/2023 10:58 AM GMT+05:30
Note : Captured by GPS Map Camera

